## శ్రీ గురుచరణకమలేభ్యో నమః

## గురు జన్మోత్సవం -21-04-2026

## శ్రీ గురుదేవ నిఖిలేశ్వరానంద ప్రయోగము

"స్వామి నిఖిలేశ్వరానంద సాధనా ప్రయోగము" ను చేసి సన్యాసులు మైన మేమంతా పూర్ణతను సాధించాము. విశేషముగా స్వామి నిఖిలేశ్వరానంద గారి కృపాప్రాప్తి కొరకే ఈ విధానము చేయబడింది. ఈ ప్రయోగవిధి మహా తేజస్వితమైయున్నది. ఈ ప్రయోగము యోగిరాజ్ మహారూపా ఋషి ద్వారా ప్రాప్తమైనది. ఈ సాధన మాధ్యమముగా, సాధనలలో సంపూర్ణ సిద్ధిని పొందుటలో, మేము సఫలమయ్యాము.

సాధకులు లేదా సాధికలు స్నానాది కార్యక్రమాలు ముగించుకుని, పసుపు రంగు లేదా తెలుపు రంగు వస్త్రాలను ధరించి, తూర్పు లేదా ఉత్తర దిశగా కూర్చోవాలి. ఎదురుగా గురువు గారి చిత్రాన్ని ఉంచి, పంచోపచార పూజ చేసి, గురు మంత్రాన్ని జపించి, ఈ సాధనను గురువారం నాడు ప్రారంభించాలి।

**వినియోగము :-**

ఓం అస్య శ్రీ ప్రాణాత్మన నిఖిలేశ్వరానంద మంత్రస్య భగవాన్ శ్రీ మహారూపా ఋషి గాయత్రీ ఛంద నిఖిలేశ్వరానంద యోగీశ్వర్యై, క్లీం బీజమ్, శ్రీం శక్తి, ఐం కీలకం, ప్రణవో ఓం వ్యాపక మమ సమస్త క్లేశ పరిహారార్థ చతుర్వర్గ ఫల ప్రాప్తయే సర్వసిద్ధిసౌభాగ్య వృద్ధ్యర్థే మంత్ర జపే వినియోగః।

**ఋష్యాది న్యాసము :-**

శ్రీ మహారూపా ఋషయే నమః - శిరసి । గాయత్రీ ఛందసే నమః - ముఖే । నిఖిలేశ్వరానంద ఋషిభ్యో నమః - హృది । శ్రీం శక్తయే నమః - నాభౌ । క్లీం బీజాయ నమః - గుహ్యే । ఐం కీలకాయ నమః - పాదయోః । ఓం వ్యాపకాయ నమః - సర్వాంగే । మమ సమస్త క్లేశ పరిహారార్థ చతుర్వర్గ ఫలప్రాప్తయే సర్వసిద్ధి సౌభాగ్య వృద్ధ్యర్థే మంత్రజపే వినియోగాయ నమః - పుష్పాంజలీ ।

| **షడంగన్యాసము** | **కరన్యాసము** | **అంగన్యాసము** |
|---|---|---|
| ఓం ఐం శ్రీం క్లీం | అంగుష్ఠాభ్యాం నమః | హృదయాయ నమః |
| ప్రాణాత్మన | తర్జనీభ్యాం స్వాహా | శిరసే స్వాహా |
| "నిం" | మధ్యమాభ్యాం వషట్ | శిఖాయై వషట్ |
| సర్వ సిద్ధి ప్రదాయ | అనామికాభ్యాం హుం | కవచాయ హుం |
| నిఖిలేశ్వరానందాయ | కనిష్ఠికాభ్యాం వౌషట్ | నేత్రత్రయాయ వౌషట్ |
| నమః | కర-తల-కర పృష్ఠాభ్యాం ఫట్ | అస్త్రాయ ఫట్ |

దీని తరువాత మానస పూజ చేయాలి

**మంత్రం : || ఓం ఐం శ్రీం క్లీం ప్రాణాత్మన "నిం" సర్వసిద్ధిప్రదాయ నిఖిలేశ్వరానందాయ నమః ||**

**(లక్షా పాతికవేలు మంత్రజపం చేయాలి)**

**ఒక లక్షా పాతిక వేల మంత్ర జప సాధనను 3, 5, 9, 11, 16, 21 లేదా 41 రోజులలో పూర్తి చేయవచ్చు.**

ప్రతిదినము కింద ఇవ్వబడిన నిఖిలేశ్వరానంద పంచరత్న స్తవనము పఠించాలి. ఆ తరువాతనే అన్న, జలములను స్వీకరించాలి. ఇలా కుదరకపోతే కనీసం సోమవారము, గురువారమైన ఇలా చేయవలెను.

## నిఖిలేశ్వరనంద స్తుతి

ఓం నమస్తే సతే సర్వ లోకాశ్రయాయ నమస్తే చితే విశ్వ-రూపాత్మకాయ ।
నమోద్వైత తత్వాయ ముక్తి ప్రదాయ, నమో బ్రహ్మణే వ్యాపినే నిర్గుణాయ ॥

త్వమేకం శరణ్యం త్వమేకం వరేణ్యం త్వమేకం జగత్-కారణం విశ్వ-రూపం ।
త్వమేకం జగత్ కర్తృ-పాతృ-ప్రహతృ, త్వమేకం పరం నిశ్చలం నిర్వికల్పం ॥

భయానాం భయం భీషణం భీషణానాం, గతిః ప్రాణినాం పావనం పావనానాం ।
మహోచ్చైః పదానాం నియంతుః త్వమేకం, పరేషాం పరం రక్షకం రక్షకాణాం ॥

పరేశం ప్రభో! సర్వ రూపావినాశిన్, అనిర్దేశ్య సర్వేంద్రియాగమ్య సత్య ।
అచింత్యాక్షర వ్యాపకావ్యక్త-తత్వ, జగద్-భాసకాధీశ పాయాదపాయాత్ ॥

ఏకో దేవః సర్వ భూతేషు గూఢః సర్వవ్యాపీ సర్వభూతాంతరాత్మా ।
కర్మాధ్యక్షః సర్వభూతాధివాసః సాక్షీ చేతా కేవలో నిర్గుణశ్చ ॥

నమస్తే-నమస్తే విభో! విశ్వమూర్తే! నమస్తే-నమస్తే చిదానందమూర్తే।

నమస్తే-నమస్తే తపోయోగగమ్యః నమస్తే-నమస్తే శ్రుతిజ్ఞానగమ్యః॥

తదేకం స్మరామస్తదేకం జపామః తదేకం జగత్-సాక్షి-రూపం నమామః।

తదేకం నిధానం నిరాలంబరూపం భవాంబోధి పోతం శరణ్యం వ్రజామః॥

యం బ్రహ్మా వరుణేంద్రరుద్ర-మారుతః స్తున్వంతి దివ్యైః స్తవైః।

వేదైః సాంగపదక్రమోపనిషదైః గాయంతి యం సామగాః॥

ధ్యానావస్థితతద్గతేన మనసా పశ్యంతి యం యోగినో।

యస్యాంతం న విదుః సురాసురగణా దేవాయ తస్మై నమః॥

జై గురు దేవ

**దేహ సూక్ష్మ ప్రయోగము :-**

పైన చెప్పిన విధంగా స్తవనము పఠించిన తరువాత క్రింది ప్రకారము దేహ సూక్ష్మ ప్రయోగమును చేయాలి.

సాధకుడు చేతిలో జలము తీసుకొని సంకల్పము చేయాలి. ఏమనంటే, నేను అముక గోత్రము, అముక నామము గల శిష్యుడను దేహరక్ష చేసుకుంటూ, నా యొక్క స్థూల దేహమును సూక్ష్మ దేహముగా పరివర్తనగావించి సమస్త బ్రహ్మాండములో విచరణ చేయగల సామర్థ్యమును పొందుటకు నేను పరమపూజ్య సద్గురు దేవులను మరియు ఆయన సమస్త శక్తులను, ఆయన సమస్త జ్ఞానమును, ఆయన సమస్త సిద్ధులతో సహా నా శరీరము నందు సమాహితము చేస్తున్నాను.

గురుదేవ శిరః పాతు హృదయం నిఖిలేశ్వరః।

కంఠం పాతు మహాయోగీ వదనం సర్వ-దృగ్-విభుః।

కరో మే పాతు పూర్ణాత్మా పాదో రక్షతు స్వామినః।

సర్వాంగం సర్వదా పాతు పరబ్రహ్మ సనాతనం।

యః పఠేద్ గురూ కవచం ఋషి - న్యాస పురః సరమ్।

సబ్రహ్మ జ్ఞానమాసాద్య సాక్షాత్ బ్రహ్మ మయో భవేత్।

భూర్జే విలిఖ్య గుటికాం స్వర్ణస్థాం ధారయేద్ యది।

కంఠె దక్షిణే బాహౌ సర్వం సిద్ధిశ్వరో భవేత్।

ఇత్యేతత్ పరమః గురూ కవచం యః ప్రకాశితమ్।

దద్యాత్ ప్రియాయ శిష్యాయ - భక్తాయ ప్రియ ధీమతే।

ఈ విధముగా సాధకుడు ఈ స్తోత్ర కవచమును పఠించి రెండు చేతులు జోడించి గురుదేవుల చిత్రము లేదా ఆయన పాదుకల ఎదుట భక్తి భావముతో ప్రణామము చేయవలెను.

కరుణామయ ! దీనేశ ! తవాహం శరణం గతః।

త్వత్ - పదాంభోరుహచ్ఛాయాం దేహి భూర్ధ్ని యశోధన॥

ఈ విధముగా సాధన మరియు ప్రయోగమును పూర్తి చేసిన ఎడల, గురువు ప్రసన్నుడైన ఆయన చిత్రమునుండి లేదా ఆయన పాదుకల నుండి స్వరము వినిపిస్తుంది.

ఉత్తిష్ఠ వత్స। ముక్తోసి బ్రహ్మ జ్ఞాన పరో భవ।

జితేంద్రియః సత్య-వాదీ బలారోగ్యం సదాస్తు తే॥

గురుదేవులు ప్రత్యక్షముగా ఎదుట లేనప్పుడు, సాధకులు పై విధంగా గురుదేవులు, ఆశీర్వదిస్తున్నట్లుగా భావించవలెను.

అర్థమేమిటంటే "హే ఆత్మీయుడా, లే ! నీవు ముక్తుడవు. నా శిష్యుడిగా వుంటూ బ్రహ్మజ్ఞానమును అధ్యయనం చెయ్యి. నీవు ఇంద్రియముల మీద, నీ వికారముల మీద మరియు

బుద్ధి మీద నియంత్రణ సాధిస్తూ సత్యవాది వైయుండి, మరియు సవాళ్ళను దృఢముగా ఎదుర్కొనుము । బలము మరియు ఆరోగ్యము ఎల్లప్పుడు నీతో నుండుగాక మరియు నీవు పూర్ణతను పొందెదవు గాక"!

తరువాత సాధకుడు నిల్చొని పూర్ణ భక్తి భావముతో గురుదేవులకు హారతిని ఇవ్వవలెను. గురుదేవులకు సమర్పించిన ప్రసాదమును తాను గ్రహించి, తన పరివారానికి పంచవలెను. గురు ఆజ్ఞ ప్రకారముగా దేవతలలాగా ఈ భూమండలము పై విచరణ చేస్తూ, గురుదేవుల ఆదర్శములను పాటించవలెను.

**********